# సొంత సంతకం

## సమాజము - సరళీకరణ - సమకాలీనత



జాన్‌సన్ చోరగుడి

అబా మీడియా ప్రచురణ

జాన్సన్ చోరగుడి

# సొంత సంతకం

సమాజము – సరళీకరణ – సమకాలీనత

# SONTA SANTAKAM

Collection of Edit Page Stories

**Johnson Choragudi**

© Author

*First Edition* : January 2014

*Cover Design :* Akbar

*Published by :*

**ABBA media**
54 -19-10 A
Jaya Prakash Nagar
Vijayawada - 520 008
Ph : 0866 2485900
mail : abbamedia@gmail.com

*For Copies* :

**Navodaya Publishers**
Karl Marx Road, Vijayawada - 2 Ph. 0866 2573500

**Navodaya Book House**
Kachiguda, Hyderabad

**Sahiti mitrulu**
Arundalpet, Vijayawada - 2 Ph. 0866 2433359

*e book : www.kinige.com*

*Printed at :*
**Sri Sri Printers**
VIJAYAWADA - 520 002
Cell : 9490 634849

**₹ : 250**
**$ : 20**

## విషయసూచిక

స్థల, కాలాలు – మధ్య నేను 10
– జాన్‌సన్ చోరగుడి

థ్యాంక్స్... 9

చర్చను పదునెక్కించగల రచన 17
– టంకశాల అశోక్

సొంత 'దర్పణం' 23
– వకుళాభరణం రామకృష్ణ

ఒకటి

**ప్రజలు**

1. వాళ్ళను బాగుచేయడం నీవల్ల ఏమవుతుంది? 25
2. ఢాకా డిక్లరేషన్ అమలుకు రాష్ట్రంలో – 'వెలుగు' 28
3. ప్రపంచ ఆర్థిక సంస్థ దూకుడుకు– ... 34
'సామాజిక వేదిక' కళ్ళెం తప్పదు !
4. స్వంత సమస్యలపై ఏమిటీ నిర్లిప్త ధోరంణి? 38
5. నూతన 'మానవ వనరు'గా... వ్యవసాయకూలీ వారసులు 42
6. పేదల కోసం 'ఇందిరమ్మ' : సత్యమా, అర్ధసత్యమా? 46
7. ఓటరు నాడి అందకపోవడం నిజమేనా ? 51
8. ఈ ఎన్నికల పాఠాలు ... 57
2014 నాటికైనా మనకు అర్థమవుతాయా?
9. మనిషిని వదలి భాష అనడం, నేల విడిచిన సాము కద? 65
10. ఇక పట్టణాల నుండి గ్రామాలకు... 70
'విలోమ వలసల' దిశలో ఆంధ్రప్రదేశ్
11. సరళీకరణ – అంతరాలను తగ్గించడానికే! 75
12. అవగాహన పెరగాల్సింది నాయకులకే 79
13. ....కడకు 'ఆత్మాన్వేషణ' మిగిలిన ఆంధ్రులు 82

రెండు

## ప్రాంతము

14. ఈనేల పదునుమీద ఉంది 87
15. సాగునీటి ప్రాజెక్టులు .. సామాజిక అంశాల దృష్టికోణం 92
16. కోస్తాను వదలని 'పాత వాసనలు' 100
17. కాటన్ తర్వాత మళ్ళీ....సామాజికన్యాయ దిశగా – 'భూమి!' 103
18. వర్ధమాన సమాజాల సరళీకరణ దృష్ట్యా.... 107
విభజన ఓటమికాదు, విజయమే!
19. అవును...నూటయాభై ఏళ్ళ తర్వాత మళ్ళీ... 113
20. 'కళింగ – 2' కు కావాలిప్పుడు ఖడ్గం లేని అశోకుడు! 117
21. ఇరుకు లో విశాలతకు... ఇక సిద్ధబాటు తప్పదు! 124

మూడు

## ప్రభుత్వము

22. 'కోడ్' కొరకరాని కొయ్యెందుకయింది? 129
23. ఇది ఒక దశ... కలక్టర్లు దేవుళ్ళేం కాదు కదా? 133
24. ప్రభుత్వ సర్వీసులపై చర్చ అవసరమా? 138
25. 'సునామీ' ప్రపంచానికి వెల్లడైన భారత్ స్వావలంభన శక్తి! 143
26. పోలవరంతో సాకారం కానున్న సాగుసందడి స్వప్నం! 148
27. గ్రామీణ ఉపాధికి ఊతం ఇవ్వనున్న చారిత్రాత్మక బిల్లు 154
28. జాతీయ ఉపాధి పథకం.. సత్ఫలితాలపైనా సందేహాలేనా? 161
29. 'ఇందిరమ్మ రాజ్యం' ఒక భావనా లేక మార్గమా? 166
30. ఆహార భద్రత... అందరి హక్కు 172

నాలుగు

## సమాజము

31. నిమ్న కులాలు – సంస్కరణలను సానుకూలంగా మలచుకోవా? 176
32. వర్గీకరణ : శాస్త్రీయదృష్టి అవసరం లేదా? 181
33. హక్కుల పోరాటంలో ఎన్నాళ్ళీ 'మంద'గమనం? 185
34. 'సెజ్'లు : సామాజిక పర్యావరణ కోణం 190
35. ప్రభుత్వాలు, ఒత్తిడిగుంపులు, మీడియా; ప్రజలు 195

36. 'పార్టీప్లస్'ల వెంపర్లాట మనకు నేర్పుతున్నదేమిటి? 199
37. నక్సలైట్లతో చర్చలు... ఒక సామాజిక ప్రయోగం గురించి! 202
38. ఈ 'వివక్ష' మూల్యం ఏటా రూ. 10 వేల కోట్లు! 207
39. 'ప్రహసన' సంవాదం 212
40. 'లెదర్ టెక్నాలజీ' ఉపాధి అవకాశాలను 'మాదిగ' యువత కాలదన్నుకోనుందా? 216
41. పారిశ్రామిక అశాంతి – 'ఉభయతారక' పరిష్కారమే మేలు! 221

ఐదు

## ప్రపంచము

42. 'నలంద' తో మళ్ళీ పునర్ వైభవం సాధ్యమా? 226
43. నలంద విశ్వవిద్యాలయం 229
44. నలంద – భారత్ – చైనా సాహిత్య సంబంధాలు 233
45. నలంద – భౌగోళిక 'ఆత్మ'! 235
46. 'ఇజ్రాయేల్ – పాలస్తీనా'ల పీట ముడిని సడలించలేమా? 237
47. ఒబామా ఎంపిక... ఏ వెలుగులకీ ప్రస్థానం ? 244
48. ...కనీసం మనం ఆఫ్రికన్లలా ఆలోచిద్దాం! 249
49. 'ఏషియన్'తో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం 254
50. 'డి – విటమిన్' లోపించింది ఎవరికి? 263
51. భావి భారత వాణిజ్యానికి – ముఖద్వారం కోస్తాంధ్ర ! 266

ఆరు

## విశ్వాసము

52. ప్రకృతి పట్ల ప్రేమను పెంచేవే ఈ పుష్కరాలు ! 273
53. ఇంకా డార్విన్ నోట్లో 'పీచు'ను పెడుతున్న వెబ్‌సైట్లు! 277
54. ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో పుష్కరాలు నేర్పిన పాఠాలు? 283
55. విలువల విధ్వంసానికేనా ఈ... 'డావిన్సీ' కోడ్! 286
56. మన నదీ తీరాలు...జీవన వికాస 'కారిడార్లు కావాలి! 291
57. క్రైస్తవ్యం : కాలాల మధ్య ఘర్షణే సంస్కృతుల ఘర్షణ! 295
58. క్రీస్తు బోధలు – మన ఉపరితలాలకే ఎందుకు పరిమితమయ్యాయి 306

69. 'కాలచక్ర' - దలైలామా భావధార 311
60. బౌద్ధ బిక్షువుల తొలి భారీ సమ్మేళనం 'కాలచక్ర' 315

ఏడు

**కాలము**

61. జీవితాన్ని ప్రేమించండి 320
62. ఎన్నెన్నో ప్రశ్నలు - ఏవీ జవాబులు! 323
63. విశ్వవిపణి సృష్టిస్తున్న మరో బూచి! 326
64. 'ఎల్.టి.ఎల్' అను ఉన్నదానికంటే పెద్దది చేయడం 332
65. సాకారమైన స్వప్నం 337
66. 'నీతో రావడం వినా మేం చేయగల్గింది ఏముంది?!' 343
67. వాళ్ళ 'మైండ్‌సెట్' ఏమై ఉంటుంది? 345
68. తెలుగునాడు మానసిక రోగుల గూడు కానుందా? 349
69. మైక్రో ఫైనాన్స్‌లో మార్కెట్ శక్తుల్ని విస్మరిద్దామా? 355
70. రెండు నిషిద్ధ పదాలు - ఒక ఆలోచన ! 359
71. అక్షరాన్ని వ్యాపార వనరుగా మార్చుతున్న సరళీకరణ జైపూర్ లిటరరీ ఫెస్టివల్ - 2012 363
72. ఆశిష్ 'నాంది ప్రస్థావన' పై మన వ్యూహాత్మక మౌనం … సబబేనా? జైపూర్ లిటరరీ ఫెస్టివల్ - 2013 369
73. 'పశ్చాత్తాపానికి పంచనామాలు వుండవు…' 374
74. సృజన పై సాగుతున్న భావదారిద్ర్య స్వారీ ఇంకా ఎన్నాళ్ళు? 377
75. 'ఆప్' కీ కసమ్ ఆచరణ సాధ్యమేనా? 383

ఎనిమిది

**మీడియా**

76. ఎన్నికల సర్వేలు వాటి వాస్తవికత 390
77. లక్ష్మి వైద్య 'స్పర్శకు' మీడియా స్పందన - హేట్సాప్! 395
78. 'ఏడాది పాలన సమీక్షలు' గురించి మరి కొంచెం వివరంగా…. 398
79. సామాన్యుడి ప్రపంచాన్ని బల్లపరుపు చేస్తున్న 'మీడియా'! 402
80. ఒక ధోరణిగా డి'జర్నలిజం ఆరంభానికి సమయమిదేనేమో! 407

# స్థల, కాలాలు – మధ్య నేను...

**అ**క్షరం అర్థంకావడం మొదలయ్యాక ఆసక్తి కలిగింది కథ మీద.

కానీ, ఎందుకో యువోత్సాహం కలగలేదు.

చదివితే చాలు అనిపించింది, అదే చేశాను.

మనకున్న సామాజిక దొంతర్లలో మా కంటే ఇంకా దిగువన ఉన్నది కేవలం ఒకటి రెండు పొరలేనేమో! సో... మన 'టేకాఫ్' మొదలయింది అక్కణ్నుంచి!

ఇంటి దగ్గర ఉన్న సి.బి.యమ్. మిషన్ స్కూల్ అక్షరం నేర్పడంతో హైస్కూల్ చదువుకు గేట్లు తెరవబడ్డాయి. ఆంగ్లాక్షరంతో పరిచయం ఉండటంతో – నాన్న (జాన్ సుందరరావు) పెదనాన్న, (జాన్ సుదర్శనం) ఇద్దరూ కూడా రెండవ ప్రపంచయుద్ధ కాలంలో మిలటరీ సర్వీసులో క్లర్కులుగా పనిచేశారు. అలా ఇంటికి అక్షరం – ప్రపంచం రెండూ పరిచయమయ్యాయి. నాన్న– అక్షరం తెలిసిన పెద్దక్క కూతురుని పెళ్ళి చేసుకోవడంతో అమ్మ కనికరమ్మ, నాన్న ఇద్దరూ ప్రభుత్వ సర్వీసులో టీచర్లు అయ్యారు. ఇక నాన్న చిన్నక్క టీచర్ అయితే, అన్నయ్య ఆదిలాబాద్ జిల్లాలో అప్పుడే కొత్తగా మొదలైన – కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో వి.ఎల్.డబ్ల్యు.ఓ.గా సర్వీస్ ప్రారంభించారు. తొలితరంలోనే ఇంత ఉందా...

ఇంతా చేసి, దీని కర్త–కర్మ–క్రియ మా నానమ్మ – మార్త.

ఎలాగంటే నాన్న ఐదేళ్ళ పిల్లవాడుగా ఉండగా తాత జేకబ్ చనిపోయాడు. నానమ్మ తన పెద్దకూతురు(అమ్మమ్మ) కుటుంబాన్ని తోడుగా ఉంచుకుని, చేసిన ఒంటరి పోరాటమిది!

స్థలం : రెండు నదుల మధ్య – కృష్ణా జిల్లా, బెజవాడ తాలూక, కంకిపాడు సమితి, కోలవెన్ను.

కాలం : యాభై ఏడేళ్ళ క్రితం ఉయ్యూరు సి.బి.యం. హాస్పిటల్‌లో మనం పుట్టక ముందు.

ఇప్పుడు ఎందుకిది అంటే, ఈ 'చూపు' ఎక్కణ్నించి మొదలయిందో చెప్పడం కోసం.

ఈస్ట్ ఇండియా కంపెనీతో మొదలై – బ్రిటీష్ ఇండియా, మచిలీపట్టణం(బందరు)

రూపంలో మా కుటుంబాన్ని ఆదుకొంది. మొదట కొందరితోనే మొదలై అంచలంచెలుగా(పోరాడిమరీ) అందరికీ చదువు చెప్పడానికి ఆమోదం సాధించిన డచ్ మిషనరీలు స్థాపించిన - నోబుల్ హై స్కూల్, షార్కీ స్కూల్, ఇంటిల్లిపాదినీ తొలితరం చదువరులను చేసింది.

ఆ చదువే - 1949 ఫిబ్రవరిలో సెంట్రల్ పోలీసు బృందాలు ఊళ్ళను జల్లెడ పడుతున్న సమయంలో ఇంటి ముందున్న వేప చెట్టు మీద మూడు రంగుల జెండా ఎగరవేసి, 'మీరు వెతుకుతున్న వ్యక్తులు ఇక్కడ ఈ రెండు వాడల్లో కూడా ఎవ్వరూ లేరు' అని కమాండెంట్‌తో ఆంగ్లంలో విడమర్చి చెప్పి మరీ, అప్పటికే ఊరి పొలిమేర్లలో పెడరెక్కలు విరిచి కట్టి ఉంచిన గూడెం, పల్లె యువకుల్ని, పెదనాన్న విడిపించి వెనక్కి తెచ్చేట్టు చేసింది!

పెద్ద మేనత్త(అమ్మమ్మ) చనిపోయేంతవరకు (1973) బైబిల్ చదివేది. 70ల మధ్యలో టీచర్‌గా రిటైరైన చిన మేనత్త వాడే ఆంగ్ల పదాలు విన్నప్పుడు ఆశ్చర్యం కలిగేది. ఎప్పుడో 40'లో పెదనాన్న మా నాన్నకు బహుమతిగా ఇచ్చిన 'ఓల్డ్ ఇంగ్లీష్' - బైబిల్ నా వద్ద ఈ మధ్య వరకూ ఉండేది. నేను హై స్కూల్‌కు వెళ్ళే నాటికే ఇంటికి ఆంధ్రప్రభ డైలీ వచ్చేది. మరుసటి యేడు ఇంటికి కరెంటు, దానితోపాటే బుష్ రేడియో వచ్చేశాయి.

ఊరు నుండి పై చదువులకు బయటకు వచ్చే ముందు ఊళ్ళోనే ఉన్న శ్రీ కృష్ణ దేవరాయ ధర్మ పుస్తక భాండగారం ఇప్పటి నా దృక్పధానికి తొలి పేజీలను అందించింది.

నాన్న ఊళ్ళోనే ఉన్న జిల్లా పరిషత్ స్కూల్ ఇంగ్లీష్ టీచర్, అమ్మ సి.బి.యమ్. మిషన్ స్కూల్ టీచర్. నేను వాళ్ళ పెద్ద అబ్బాయిని (తమ్ముడు నా కన్నా ఏడు యేళ్ళ చిన్నవాడు) ఇంటి వాతావరణం ఇలా ఉంటే, ఇంట్లో నుంచి బయటకు వస్తే, పరిసరాల్లో వాకిళ్ళలో అక్కడక్కడా కనిపించే పెద్ద పెద్ద తోళ్ళు నానబెట్టే రాతి తొట్టెలు - చెప్పులు కుట్టే పనుల్లో నిమగ్నమై ఉండే బాబాయిలు, పెద్దనాన్నలు. హైస్కూల్ చదువు అయ్యాక బందరు - నోబుల్ కాలేజి, ఇంటర్మీడియట్, బి.ఎ. ఆ తర్వాత ఆంధ్ర యూనివర్శిటీ ఎమ్మే చరిత్ర. క్లాస్‌మేట్‌తోనే కులాంతర వివాహం.

అలా 60-80 ల మధ్య ఒక జీవితానికి సరిపడినంత అట్టడుగు బతుకుల గురించిన 'ఫస్ట్ హ్యాండ్' సమాచారంతో కార్యక్షేత్రంలోకి ప్రవేశం జరిగింది. చెట్టుకు పట్టిన మంచులా నాతోనే ఉన్న గతం, అచ్చమైన దేశవాళీది కనుక - మళ్లీ సిద్ధాంతాల నుంచి జీవితాన్ని చదవాల్సిన అవసరం పడలేదు.

ఇప్పటికీ వృత్తి - ప్రవృత్తుల మధ్య 'టైట్ రోప్ వాక్ ' ఇష్టపడే అంశం.

అక్షరం అర్థమయ్యాక ఆసక్తి కలిగింది - కథ మీద.

కానీ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో స్లైడ్ షో మాదిరిగా వెంటవెంటనే తలపుల తలుపు తడుతున్న సందర్భాలు ఎక్కువ కావడంతో – 'వ్యాసానికి' తలుపు తెరిచి దాన్ని బయటకు పంపాక గాని ఉక్కపోత తగ్గించు కోలేకపోవడం మొదలయింది. అలా రెండు దశకాలు ముగిశాయి. అయితే ఆ రెండు కూడ ఈ దేశంలో 'సరళీకరణ' కాలం కావడం యాదృచ్ఛికమే కావచ్చు. తగిలించుకోవడానికి మరేవీ అదనపు అద్దాలు లేని వాణ్ని కనుక 'చూపు' అలా మొదటి నుంచీ సొంతమే అయింది.

**– 2 –**

పుస్తకాన్ని మీ చేతులకు అప్పగించిన తర్వాత కూడా, మళ్ళీ ఇది ఏమిటో నేను మీకు చెప్పబూనడం చిరాగ్గా ఉంటుంది. అయితే – కాలము, ప్రాంతము, ఈ రెండింటినీ కలిపి చూడవలసిన 'కాలిక స్పృహ' దృష్టి అవసరతను చెప్పడం కోసం ఇప్పుడు ఇదంతా. 'చరిత్ర' (కాలము) ఒక తరంగంలా మా కుటుంబంలోకి ప్రవేశించి ఇంటిల్లిపాదినీ అది తన మీద ఉంచుకొని మరీ వర్తమాన పౌర సమాజ ప్రధాన స్రవంతిలో మమ్మల్ని కలిపింది.

అదెలాగో చెప్పాలి. నాకు ముందున్న రెండవ తరాన్ని, బ్రిటిష్ చర్చి – రాజ్యము 'లిబరేట్' (సరళీకరిస్తే) చేస్తే, మూడవ తరాన్ని రాజ్యం ఆదుకుంది. నాలుగవ తరం గురించి చివర్లో చెబుతాను. ఇక్కడ నా అనుభవం ఒకటి చెప్పాలి. తొమ్మిదేళ్ళ క్రితం పెంగ్విన్ ప్రచురించిన ఒక ఆంగ్ల గ్రంధాన్ని ఒక పబ్లిషింగ్ హౌస్ కోసం నేను తెలుగులోకి అనువదించాను. అది నా తొలి అనువాదం. దాన్ని, కేంద్ర సర్వీసులో కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి శ్రీ బి.కె. రావు చదివారు.

'ఎన్ని తరాల నుంచి మీ కుటుంబంలో విద్యావంతులు ఉన్నారు'? అని ఆయన నన్ను అడిగారు.

'నాది రెండవ తరం' చెప్పాను.

ఆ తర్వాత నా అనువాదం పై ఆయన మెచ్చుకోలు సంగతులు ఇప్పుడు ఇక్కడ అప్రస్తుతం.

వడగట్టడానికి రకరకాల పద్ధతులు ఉంటాయి మరి!

ఇవ్వడానికి ఎటూ లేదు, కాని ఈ దేశ 'చరిత్ర' నుండి తీసుకున్నది మాత్రం ఎంతో ఉంది.

ఇక్కడ 'చరిత్ర'అని అంటున్నది – వందేళ్ళ కాలంలో నుంచి అనే అర్ధంతో.

మూడు తరాలను కూడా అది ఎప్పుడూ ప్రధాన స్రవంతి (మెయిన్ స్ట్రీమ్) లోనే ఉంచింది. అలాగని ఒక్కసారిగా ఆసాంతం లోపలికి తీసుకున్నదని కాదు. మన వైపు నుంచి ఉన్న సిద్ధబాటును (ప్రిపేర్డ్‌నెస్) అది అంగీకరించింది అంతే. నాన్నకున్న ఇంగ్లీష్ పరిజ్ఞానం ఆయన్ని కృష్ణాజిల్లాలో, హైదరాబాద్ – విజయవాడ రహదారి మీద ఉన్న –

జగ్గయ్యపేట, నందిగామ, పటమట, చివరిగా మా ఊరు కోలవెన్ను జిల్లా పరిషత్ హైస్కూల్ టీచర్‌గా (ఫోకల్ పోస్టింగ్స్) ఉండేట్టు చేసింది. అమ్మ అయితే ఇప్పటికీ మా ఊరుకి రెండవ తరగతి టీచరే!

ఐదేళ్ళ క్రితం జరిగింది ఇది. అప్పుడు నేను విశాఖలో పనిచేస్తున్నాను. కుటుంబంతో అమ్మను చూడ్డానికి మా ఊరు వచ్చాము. మధ్యాహ్నం భోజనం చేస్తున్నాం. ఇంతలో గేటు వద్ద శబ్దం. వడ్డన ఆపి అమ్మ వెళ్ళింది. వచ్చింది హైస్కూల్ విద్యార్థులు. కారణం– 'స్కూల్లో పాటల పోటీలు జరుగుతున్నాయి. పాడటానికి మాకు ఒకటి రెండు ప్రబోధ గీతాలు రాసివ్వండి.' పిల్లల వేడికోలు. అంతే – చేతులు కడుక్కుని, వాళ్ళకు అవి రాసిచ్చి, వాటిని ఎలా ప్రాక్టీస్ చెయ్యాలో చెప్పి మరీ ఆమె లోపలకి వచ్చింది. ఆ వచ్చిన పిల్లల తాతలకో లేదా నానమ్మలకో బహుశా అమ్మ టీచర్ అయ్యుండవచ్చు!

సొంత సొదకాదు, కారణం ఉంది చెప్పడానికి.

బహుశా 1965లో కావచ్చు మా ఊరి పంచాయితీ భవనం ప్రారంభోత్సవం. సభ జరిగింది. అమ్మ తన మిషన్ స్కూల్ పిల్లలతో తాను నేర్పిన అభినయ గీతాలతో ప్రదర్శన చేయించింది. 'మా పిల్లలు ఒక ప్రబోధ గీతం పాడతారని' ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి రికార్డింగ్ కోసం వచ్చిన అధికారిని అమ్మ అభ్యర్థించింది. (సర్పంచ్ చెప్పిన మీదట అందు కోసం ముందుగా పిల్లలకు ఆమె తర్ఫీదు ఇచ్చింది) అప్పటికే కొందరు సమితి అప్పర్ ప్రైమరీ స్కూల్ పిల్లలకు అవకాశం ఇచ్చిన ఆవ్యక్తి (పేరు రాయడం లేదు) అందుకు నిరాకరించారు. తన బడి పిల్లలు – తాము పాడిన పాట రేడియోలో వచ్చిందన్న ఆనందాన్ని వాళ్ళు పొందాలని ఆమె తాపత్రయం. అప్పటి అమ్మ నిరుత్సాహం నాకు చానాళ్ళ పాటు గుర్తుండి పోయింది.

విజయవాడలో 90'వ దశకం చివర్లో నేను పని చేస్తున్నప్పుడు, ఆకాశవాణి వాళ్ళు – 'విజయవాడ నగరం మీద ఓ ఆరు వారాల టాక్ సిరీస్ మీతో చేయాలనుకుంటున్నాం' అని అడిగారు. చేశాను. తర్వాత అది 'మన విజయవాడ' పేరుతో పుస్తకంగా వచ్చి హాటు కేకుల్లా అమ్ముడు పోయింది. కొన్నాళ్ళ తర్వాత – దాన్ని కొంత నవీకరించి వెయ్యండి, చాలామంది అడుగుతున్నారు అని నవోదయ రామమోహనరావుగారు విసుగొచ్చేంత వరకు అడిగి తర్వాత మానేశారు. చేయాల్సి ఉంది. 1965–1995 మధ్య కాలాన్ని – వ్యత్యాసాన్ని గమనించాల్సిన అవసరాన్ని చెప్పడానికే ఇదంతా. ఇప్పుడు ప్రతి శుక్రవారం రేడియోలో 'గాంధీ మార్గం' తర్వాత వచ్చే 'వార్తా వ్యాఖ్య' కార్యక్రమంలో మాట్లాడే విశ్రాంత సంపాదకుల జాబితాలో ఆకాశవాణి విజయవాడ కేంద్రం నా పేరు చేర్చడం ఇప్పటికి మూడు నెలల క్రితం నాటి సంగతి.

కాలము – ప్రాంతము ఈ రెండింటి స్పృహ, నేను, నిలబడాల్సిన స్థానాన్ని నాకు నిరంతరం చూపిస్తూనే ఉంది. అందుకే 'చూపు' సంగతి సరే, అయితే ఎక్కడి నుంచి చూస్తున్నాను, మనం నిలబడింది ఎక్కడ అనేది ముందుగా స్పష్టం చేయడం, అది నా బాధ్యత అవుతుంది. ఎందుకంటే చూడ్డం అందరం చేస్తాం, కాని మనకు కనిపిస్తున్నది ఏమిటి అనేదే ఒక నిరంతర సంభాషణగా ఇందులో మలచడం జరిగింది. ఎలాగంటే ఈ ఎనభై వ్యాసాల్లో కూడా చూసినదాని కంటే, కన్పించిన దాని గురించి మాట్లాడిందే ఎక్కువ కనుక.

**– 3 –**

వీటిలో ఎక్కువ వ్యాసాలు 'వార్త' దినపత్రికలో వచ్చాయి. ఆ తరువాత సాక్షి, ఆంధ్రజ్యోతి, ఇంకా ఇతర పత్రికల్లో ప్రచురించబడినవే. ఇందులో కొన్ని ఏ పత్రికకు పంపనివి, పాఠకులకు చేరనివి కూడా ఉన్నాయి. ఇప్పుడు అన్నీ ఒక చోట చేరాయి కనుక ఇక చదువరులకు సౌలభ్యం. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్', 'బిజినెస్ స్టాండర్డ్' లో పనిచేసి కొన్నాళ్ల క్రితం కన్ను మూసిన ఓ సీనియర్ పాత్రికేయుడు ఎనిమిదేళ్ళక్రితం – 'మీ వ్యాసాలు చాలా 'ఒరిజినల్'గా ఉంటాయి' అన్నాడు. నవ్వేసి ఉరుకున్నాను. కాని ఆయన అన్నది ఏమిటో అర్థంకావడానికి నాకు ఎక్కువ సమయమే పట్టింది.

ఆయన ఒక్కరే కాదు, ఇటువంటి 'ఫీడ్‌బ్యాక్' మొదటి నుంచీ ఉన్నదే.

అయితే ఎక్కువ మందిది స్పందన లేని మౌన పరిశీలన!

నాకా విషయం తెలుసు.

ఆయన 'ఒరిజనల్'గా ఉంది అనడం అంటే – ఓ సంఘటనో సందర్భమో అప్పటికే తెలిసినదే అయినప్పటికీ, దాని గురించి నా వ్యాసంలో జరిగిన చర్చ భిన్నంగా, తాజాగా ఉండటం కావచ్చు. లేదా చలామణిలో ఉన్న ఒక్కటి రెండు ఆలోచనా ధోరణులకు సమాంతరంగా కొత్త వ్యాఖ్యానాన్ని నా వ్యాసాలలో వారు గమనించడం కావచ్చు. అదేమయినప్పటికీ ఆయన అన్నట్టుగా అవి 'ఒరిజనల్‌గా' ఉండి ఉన్నట్లయితే, అందుకు కారణం మాత్రం – అవి జీవితం నుంచి తీసుకున్నవి కావడమే.

నా వ్యాసాల మీద ఉన్న విమర్శ గురించి కూడా నేను మాట్లాడవలసి ఉంది. ప్రధానంగా వ్యాసాలు ఎక్కువ సాంద్రంగా ఉంటాయి. సాధారణ పాఠకుడికి అర్దమయ్యేట్టుగా ఉండవు. ఇంకా కొంచెం సరళం చేయవచ్చు. తరచూ వినిపించే ఫిర్యాదు ఇది. దీనికి నా జవాబు – నేను చెప్పాలనుకున్న విషయానికి, నేను ఎంచుకొన్న శైలి సరైనదే. మరొకటి – ఇంగ్లీషును తెలుగులో వ్రాసినట్టు ఉంటుంది. ఇది కొద్దిమంది అన్నది. నిజమేనేమో. కాని అది కావాలని చేస్తున్నది మాత్రం కాదు.

ఇవి వృత్తిలో భాగంగా వ్రాసినవి కావు. ప్రభుత్వ సర్వీసులో పనిచేస్తూ వ్యక్తిగత స్థాయిలో రాసినవి. ఉన్న ఈ చిన్న నేపథ్యంలో, జీవన భద్రత సహజంగానే ప్రథమ ప్రాధాన్యత అయింది. అలాగని సర్దుబాటు చేసుకున్నది ఎక్కడా లేదు. యూనివర్శిటీ చదువులు అయిన ఆరు నెలలలోనే విశాఖలో ఎల్.ఐ.సి.లో చేరాను. ఏడాదిలోనే దానికి రాజీనామా చేసి హైదరాబాదులో సచివాలయంలో ఆర్థిక శాఖలో 3 ఏళ్ళు పని చేశాను. 1983లో కృష్ణవేణితో వివాహం. ప్రవృత్తికి నచ్చని ఉద్యోగాల ఉక్కపోత భరించటం కష్టంగా ఉండేది. రాజీనామా చేసి ఇప్పుడు పనిచేస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖలో చేరాను. అలా 1985 జూన్‌లో రాజధాని నగరంలో సచివాలయంలో ఉద్యోగానికి రాజీనామా చేసి, విశాఖ జిల్లా పాడేరు గ్రామం – రెండేళ్ళ కూతురు స్రవంతి, ఆరు నెలల కొడుకు రాహుల్‌తో చేరాము. ఏడేళ్ళ తర్వాత 1992లో మన్యం నుంచి తిరిగి మైదాన ప్రాంతానికి చేరాము.

లెక్కకైతే ఇప్పుడు చేస్తున్నది నాల్గవ ఉద్యోగం.

**– 4 –**

రాయడం కోసం చదవాలి. చదవడం మన ప్రపంచాన్ని విస్తరింపచేస్తుంది. ఈ నవంబరులో నా వ్యాసం చదివిన ఒక ప్రముఖ కవి – 'మీ ఆలోచనల సరిహద్దును అంత విస్తృతికి మీరు ఎలా తీసుకుని వెళ్ళగలుగుతున్నారు అది ఎలా సాధ్యం అవుతున్నది' అని అడిగారు.

థాంక్స్ చెప్పాను. నిజమే – నేను 'బౌండరీ' దాటి చాలా కాలం అయింది.

ప్రస్తుతం 'కాంటూర్స్' వద్ద పని చేస్తున్నాను. "అదే కొనసాగిస్తాను".

ఇందులో 'నలంద యూనివర్శిటీ' వ్యాసం రాయడానికి నాలుగు నెలలు పట్టింది. అప్పుడు స్పాండిలైటిస్ కూడా వచ్చింది. అప్పట్లో అంత పెద్ద వ్యాసాన్ని ఏమి చేయలో అర్థంకాక 'వార్త' సంపాదక వర్గం దాన్ని పెండింగ్‌లో ఉంచింది. తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం నలంద యూనివర్శిటీ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు నా వ్యాసాన్ని నాలుగు భాగాలుగా ప్రచురించింది. అది హిందీలో తర్జుమా అయితే బాగుంటుంది అని అప్పట్లో కొందరు అన్నారు. కాని అవ్వలేదు.

ఎందుకిదంతా ?!

అయినా, తోళ్ళ తొట్టెల పరిసరాల్లో మొదలైన బాల్యం యాభై ఏడు ఏళ్ళ వయసులో –

'బౌండరీ' దాటి చాలనాళ్లయింది, ఇప్పుడు 'కాంటూర్స్' వద్ద పనిచేస్తున్నాను అనటం 'అడాసిటీ' కాదా?

sonta santakam

johnson choragudi

*Collection of edit page stories*

“ఆశిష్ నంది భవిష్యత్ భారత జాతికి ఒక ‘మాగ్నాకార్టా’ను ప్రకటించారు. ఇకముందు - దానిని మరింత సరళీకరించగలిగిన సృజన శక్తుల చొరవ ఇప్పుడు ఇక్కడ మనకు అవసరం. అందుకు ‘ఇండియన్ సైక్’లోనే ఓ పెద్ద కుదుపుతో కూడిన భావనాత్మక బదిలీ జరగాల్సి ఉంది. కులీన వర్గాలు వారి అవినీతిలో నిర్లక్షిత వర్గాలకు భాగస్వామ్యం ఇవ్వడం చిన్న విషయం ఏమీ కాదు. మొదట, అటువంటిది ఒకటి ఉందని సంబంధిత వర్గాలు ఒప్పుకోవడం దగ్గర నుండి ఆ దిశలో తొలి అడుగుపడాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ ఒక ఎరుక కూడా మనకు అవసరం. దీనికి ప్రపంచీకరణ తర్వాత, మనం అంగీకరించిన సరళీకరణ ప్రక్రియ కారణమని మనం గుర్తెరగాలి”.



a publication of abba media

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2483**

* * *